బీఆర్ఎస్ జోరుగా ప్రచారం

- పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం
- కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్, కవితను గెలిపించాలని ఓట్ల అభ్యర్థన
- సాదరంగా స్వాగతిస్తున్న ప్రజలు

ఖిలా వరంగల్ గ్రౌండ్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్, బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ : అలంకానిపేటలో వృద్ధులను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు

శాయంపేటలో బీఆర్ఎస్ గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హసన్‌పర్తి : బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని వ్యాపారస్తుడిని కోరుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

నల్లబెల్లి/ఖానాపురం/కరీమాబాద్/గిర్మాజీపేట/ఐనవోలు/చెన్నారావుపేట/నెక్కొండ, మే 9: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో జోరు పెంచాయి. పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్, మహబూబాబాద్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నల్లబెల్లి మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడుచెక్కలపల్లెలోని ఎర్రచెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు ఎంపీటీసీ సపావట్ దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో నాయకులు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అలాగే, నల్లబెల్లి, ముచ్చింపుల, గుండ్లపహాడ్, లెంకాలపల్లి, నారక్కపేటలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఖానాపురం మండలం మంగళవారిపేటలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మాలోత్ కవితను ఎంపీగా గెలిపించాలని కోరారు. అంతేకాకుండా బీఆర్ఎస్ నాయకుడు కోరె కృష్ణ ఆధ్వర్యంలో వరంగల్ 40వ డివిజన్‌లో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వరంగల్ 29వ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, 25వ డివిజన్ అధ్యక్షుడు జన్ను శ్యామ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఐనవోలు మండలంలోని ఐనవోలు, పున్నేల్, పెరుమాండ్లగూడెం, కొండపర్తి, వనమాలకనపర్తి, ముల్కలగూడెం, పంథిని, నందనం, లింగమోరిగూడెంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. మండలకేంద్రంలో ముదిరాజ్ కులస్తుల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మానుకోట ఎంపీగా మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు నర్సంపేట మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇప్పల్‌తండాలో మాజీ సర్పంచ్ బానోత్ సుజాత, బీఆర్ఎస్ మండల నాయకులు బానోత్ శంకర్‌నాయక్, ఈర్య ఆధ్వర్యంలో కార్యకర్తలు ఓట్లు అభ్యర్థించారు. గురిజాలలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, మండల నాయకులు గడ్డం కొమురయ్య, అన్న రాజమల్లు, చిన్నపెల్లి నర్సింగం ఆధ్వర్యంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కవితను గెలిపించాలని చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. తూటి శ్రీనివాస్, కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నెక్కొండ మండలంలోని అలంకానిపేటలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. మాలోత్ కవిత గెలుపు కోరుతూ మాజీ సర్పంచ్ మాదాసు రవి, వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, యూత్ అధ్యక్షుడు లక్కాకుల సంతోష్ ప్రచారం చేశారు. అలాగే, నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివకుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రమేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

సుధీర్ గెలుపు కోసం కోటలో ప్రచారం

ఖిలా వరంగల్ : వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఖిలావరంగల్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే, 37వ డివిజన్‌లో కార్పొరేటర్ సువర్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

సుధీర్‌కుమార్‌కే ఉద్యమకారుల మద్దతు

కాశీబుగ్గ: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కే తెలంగాణ ఉద్యకారుల సంపూర్ణ మద్దతు ఉంటుందని వర్ధన్నపేట డివిజన్ ఫోరం అధ్యక్షుడు, ఉద్యమకారుడు నేరెళ్ల రాజు అన్నారు. వరంగల్ 3వ డివిజన్ కొత్తపేటలో కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బొచ్చు రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నేరెళ్ల రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్, బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పైడిపల్లి లోని అంబేద్కర్‌నగర్, రచ్చబండ, ఎస్సీ కాలనీ, రజకవాడ, యాదవవాడ, మద్యగూడెంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను సారంగపాణి(జేఎస్‌పీ), జన్ను కరుణాకర్, ప్రతాప్, కృష్ణ, రమేశ్, విజేందర్, ఆదం, అనిల్‌కుమార్ పాల్గొన్నారు. 14వ డివిజన్ బాలాజీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేతిరి రాజశేఖర్, గంధం గోవిందు, పత్రి రాజపోశాలు ఆధ్వర్యంలో ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు.

సుధీర్ కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

కాజీపేట : బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ రాష్ట్ర నాయకులు పాలడుగుల శివకుమార్, శిరుమల్ల దశరథం కాజీపేటలోని సోమిడి, విష్ణుపురి, బోడగుట్ట, బాపూజీనగర్, ఇంపిరియల్ కాలనీ తదితర కాలనీల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

హనుమకొండ చౌరస్తా : సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ 8వ డివిజన్ బీఆర్ఎస్ అర్బన్ యూత్ ప్రెసిడెంట్ రుద్రోజు సంపత్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. **న్యూశాయంపేట :** గ్రేటర్ పరిధి 31వ డివిజన్ న్యూశాయంపేటలో సుధీర్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

దామెర : మండలంలోని దామెరలో ఎంపీటీసీ పోలం కృపాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని రాజు పాల్గొన్నారు. ఊరుగొండలో వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, గ్రామ అధ్యక్షుడు కునాటి సునీల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జన్ను విద్యాసాగర్, సాంబయ్య ప్రచారం చేశారు. దమ్మన్నపేటలో పీఏసీఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్, మాజీ సర్పంచ్‌లు పాండవుల భిక్షపతి, రాణీ రఘుపతిరెడ్డి పాల్గొని ఉపాధి కూలీల ఓట్లను అభ్యర్థించారు. పులుకుర్తి, కోగిల్వాయి, వెంకటాపురం, దుర్గంపేట, ముస్త్యాలపల్లి, తక్కళ్లపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు.

శాయంపేట : సుధీర్ కుమార్ గెలిపించాలని కోరుతూ శాయంపేటతో పాటు మాందారిపేట, పత్తిపాక, హుస్సేన్ పల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, అప్పయ్య పల్లి, నూర్జహాన్ పల్లి, కాట్రపల్లి, రాజుపల్లి, సాధనపల్లి, సూర్య నాయక్ తండా, గంగిరేణి గూడెం, వసంతపూర్, కొప్పుల, జోగంపల్లి, మైలారం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్, జిల్లా నాయకులు నిమ్మల మహేందర్, రమేశ్, పొడిశెట్టి గణేశ్ , బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, పల్లెబోయిన సారయ్య, బాపురావు, గౌస్, బైరి శ్రీను, ఎలీషా, మాధవరావు , వెంకట్రావు, మార్క సుదర్శన్, అడప ప్రభాకర్, నమిత బాజా అశోక్, రాజమహ్మద్, అరికెళ్ల విజయ్, బెరుగు రాకేశ్, పొడిసెట్టి శివ, ఎండీ ముస్తఫా, దేవు వినయ్, దేవ రాజేశ్, కోకిల రాజేశ్ పాల్గొన్నారు.

సుధీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

హసన్‌పర్తి: మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేసి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. హసన్‌పర్తిలో దివ్యాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 66 డివిజన్ అధ్యక్షుడు పాపి శెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్, దీకొండ భిక్షపతి, బోడ యుగేందర్ పాల్గొన్నారు.

తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీలు చేసిందేమీ లేదు

- కాంగ్రెస్ పాలనలో వెనుకబాటు : మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్
- సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : చల్లా ధర్మారెడ్డి

పరకాల, మే 9 : ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని, మళ్లీ తెలంగాణ గడ్డపై కరెంటు కోతలు, రైతు ఆత్మహత్యలు, బీడు భూములతో మునుపటి రోజులు వస్తున్నాయని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే తెలంగాణను దేశానికే మార్గదర్శకంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ప్రధాని మోదీ వరంగల్‌కు ఏం చేశాడో చెప్పలేని దీన స్థితిలో ఉన్నాడన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హరీశ్‌రావు చాలెంజ్‌ను స్వీకరించి, ఆగస్టు 15లోగా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుధీర్‌కుమార్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నాయకులు మేడిపల్లి శోభన్, బండి సారంగపాణి, నిప్పాని సత్యనారాయణ, నేతాని శ్రీనివాస్‌రెడ్డి, లింగమూర్తి, ప్రకాశ్‌రావు, దామెర మొగిలి, విజయపాల్‌రెడ్డి, గందె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోనాయిమాకులలో సన్నాహక సమావేశం

గీసుగొండ : మండలంలోని కోనాయిమాకులలోని పీడీఆర్ గార్డెన్‌లో జరిగిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వారి వెంట రాష్ట్ర నాయకులు శోభన్‌కుమార్, జడ్పీటీసీ ధర్మారావు, కార్పొరేటర్లు మనోహర్, బాబు, నాయకులు చింతం సదానందం, శివకుమార్, రాజయ్య, ప్రకాశ్, వేణుగోపాల్‌రెడ్డి, కోటి, రవీందర్, బాబురావు, జైపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, మురళి, రమేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, పక్కన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్

ఎయిడ్స్‌పై జాగ్రత్తగా ఉండాలి

పోచమ్మమైదాన్, మే 9: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై యువత జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోలర్ సొసైటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ కోరారు. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో యూనివర్సిటీ స్థాయి కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్‌పై కేఎంసీలోని ఆడిటోరియంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ మదన్‌మోహన్, స్టేట్ యూత్ ఆఫీసర్ రమేశ్, డాక్టర్ స్వర్ణమాధురి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, డాక్టర్ సురేందర్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

నయీంనగర్, మే 9 : పోలింగ్ రోజు స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరుగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో గురువారం వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విధులు నిర్వహించే మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకూ అన్ని ఘటనలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాస్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి బాలకృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలిరాజు పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి

ఎల్కతుర్తి, మే 9 : జగన్నాథపూర్‌కు చెందిన పంజాల ఎల్లమ్మ(65) బావిలో పడి మృతి చెందినట్లు ఎస్సై గోదారి రాజ్‌కుమార్ చెప్పారు. ఎల్లమ్మ ఈ నెల 7న తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లింది. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె చిన్న కుమారుడు తిరుపతి బావి వద్దకు వెళ్లి చూశాడు. దీంతో బావిలో ఎల్లమ్మ మృతదేహం కనబడింది. మృతదేహాన్ని బయటకు తీయించి, హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతురాలి పెద్ద కుమారుడు సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'కేంద్రంలో మార్పు అవసరం'

గిర్మాజీపేట, మే 9: రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో మార్పు అవసరమని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ అన్నారు. గురువారం వరంగల్ రత్న హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లలో మోదీ ప్రభుత్వం అమలు చేసిన ఆర్థిక, సామాజిక విధానాలు తిరోగమన దిశలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చాయి. సమావేశంలో సామాజిక ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి శ్రీనివాసగౌడ్, దయాల సుధాకర్, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హవాలా మోసం గుట్టురట్టు

పోచమ్మమైదాన్, మే 9: హవాలాలో పెట్టుబడి పెడితే మూడింతల డబ్బు వస్తుందని మోసం చేసిన వారి గుట్టు రట్టయింది. వరంగల్‌కు చెందిన పత్తి వ్యాపారి ఫిర్యాదుతో మట్టెవాడ, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టి హైదరాబాద్‌కు చెందిన నిందితులు కొంగర శ్రీకాంత్, నల్లబెల్లికి చెందిన ఉప్పునూతల విష్ణును అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 8.50 లక్షలను రికవరీ చేశారు. ఈ మేరకు మట్టెవాడ ఏసీపీ నందిరాంనాయక్ గురువారం రాత్రి వివరాలు వెల్లడించారు. నాయుడు అనే వ్యక్తి వాట్సాప్ కాల్ ద్వారా వరంగల్‌కు చెందిన ఎన్.పూర్ణచందర్‌రావును పరిచయం చేసుకొని రూ. 5 కోట్లు తమకు ట్రాన్స్‌ఫర్ చేస్తే మీకు తిరిగి రూ. 15 కోట్లు ఆర్టీజీఎస్ అకౌంట్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తామని నమ్మించాడు. దీంతో పూర్ణచందర్‌రావు గత 2022 డిసెంబర్ 12న రూ. 5 కోట్లను హవాలా ద్వారా ఢిల్లీకి ట్రాన్స్‌ఫర్ చేశాడు. అనంతరం తనకు రూ. 15 కోట్లు రాకపోవడంతో గత నెల 30న మట్టెవాడ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు హైదరాబాద్‌కు చెందిన కొంగర శ్రీకాంత్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ లైబ్రేరియన్ ఉప్పునూతుల విష్ణు ములుగురోడ్డు వద్ద తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి నుంచి రూ. 8.50 లక్షలను రికవరీ చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

వరంగల్, మే 9 : ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమని తూర్పు నియోజవర్గం ఏఆర్వో, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో సెక్టార్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డిస్ట్రిబూషన్ సెంటర్ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అధికారులు మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఇక్బాల్, ఏఎల్ఎంటీలు సందీప్, కనుకయ్య, నాగరాజు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

కాశీబుగ్గ, మే 9: ఓటు ద్వారానే ప్రజాస్వామ్యం మనుగడ సాధిస్తుందని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో గురువారం ఆమె ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భాగ్యలక్ష్మితో పాటు చాంబర్ అధ్యక్షుడు బీ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎంవో పాలకుర్తి ప్రసాద్‌రావు, కార్యదర్శి రెడ్డినాయక్, తూర్పు నోడల్ అధికారి కోలా రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో పాల్గొన్న భాగ్యలక్ష్మి

'బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు రద్దు'

శాయంపేట, మే 9 : బీజేపీకి ఓటు వేసి, గెలిపిస్తే రిజర్వేషన్లు రద్దు చేయడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని కొప్పుల, పత్తిపాక గ్రామాల్లో గురువారం జరిగిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌కు టీఎస్ ఎమ్మార్పీఎస్ మద్దతు

భీమదేవరపల్లి, మే 9 : బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు టీఎస్ ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం మండలంలోని ముల్కనూరులో టీఎస్ ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కొడిపాక సారంగం విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న బీజేపీకి మందకృష్ణ మద్దతు తెలుపడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క మాదిగ బిడ్డకు కూడా సీటు ఇవ్వలేదని మండిపడ్డారు. బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో టీఎస్ నాయకులు అంబాల చక్రపాణి, కనకం శంకరయ్య, శనిగర మధు, కొమ్ముల నగేశ్, కొమ్ముల రవీందర్, అంబాల బక్కరాజు, యాకూబ్, లక్ష్మణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, the undersigned MEGHANI AMINMOHAMMED BADRUDINBHAI (New name) previously called MEGHANI AMINMOHMAD BADRUDDIN (Old name). S/o MEGHANI BADRUDDIN CHATURBHAI R/o., H.no: 8-10-64/1, Masoom Ali Street, Opp: Dr Bachu Muralikrishna Hospital, Girmajipet, Warangal, District -506002, TELANGANA solemnly declare.
NTW-17042

CHANGE OF NAME
★I, the undersigned MOHAMMAD RABBANI (New Name), S/o. Mohammed Abdul Nabi previously called MOHAMMED RABBANI (Old Name) H.No. 3-4-248/4, New Raipura, Hanamkonda, Hanumakonda Dist., Telangana State- 506 001, INDIA,and solemnly declare.
NTW-17041

CHANGE OF NAME
★I, the undersigned SHAIK FAREETH (New name) previously called SHEIK FAREETH (Old name) S/o. MOHAMMAD YOUSUF R/o., H.No. 19-10-299/1A, Shambhunipet, Khila Warangal, Warangal Dist - 506 005, Telangana, India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, GUGULOTH SAHASRA (Old Name), D/o. GUGULOTH BABULAL R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as GUGULOTH VEDANSHIKA (New Name) D/o GUGULOTH BABULAL.
NTW-5696

CHANGE OF NAME
★I, GUGULOTH SRITHIKA (Old Name), D/o. GUGULOTH BABULAL R/o. Kothapeta (Vi), Bayyaram Mdl, Mahabubabad Dist.-507211. Have changed my name as GUGULOTH ANVIKA (New Name) D/o GUGULOTH BABULAL.
NTW-5696

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

'మీట్ ద ప్రెస్'లో మాట్లాడుతున్న కడియం కావ్య

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

- పరిశ్రమలను ప్రైవేటీకరిస్తోంది
- కడియం కావ్య

హనుమకొండ చౌరస్తా, మే 9 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చేందుకు కుట్ర చేస్తుందని కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ద ప్రెస్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఏమీ ఆశించకుండా రాజకీయాల్లోకి వస్తున్నానని తెలిపారు. వైద్య పరంగా పేదలకు సేవ చేస్తున్నానని, కడియం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో నాన్న అర్హత చూసి కాంగ్రెస్ నాకు టికెట్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిషన్ ఏర్పాటు చేసి జిల్లాలను కలిపే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వరంగల్ జిల్లాకు రావాల్సిన పరిశ్రమలను బీజేపీ తరలిస్తుందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తోందని మండిపడ్డారు. అలాగే, రాజ్యాంగాన్ని మారుస్తా అంటుందని, ప్రజలు ఆలోచించాలన్నారు. అది ఒక మతతత్వ పార్టీ అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీలో చేరనని చెప్పారు. వరంగల్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. హైదరాబాద్, వరంగల్, భూపాలపల్లి ఇండస్ట్రీ ఏరియాగా మార్చడానికి ప్రయత్నం చేస్తానన్నారు. విభజన హామీల్లో భాగంగా కాజీపేట రైల్వేకోచ్ సాధిస్తానని, ప్రభుత్వ పాఠశాల, దవాఖానల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పాటుపడతానన్నారు. మహిళా సాధికారతకు నైపుణ్య శిక్షణ తరగతులతో పాటు ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ ఎంపీగా 35 ఏళ్ల తర్వాత మహిళకు అవకాశం వచ్చిందని ఆమె వివరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌కు ఎన్ఆర్ఐల మద్దతు

హనుమకొండ, మే 9 : బీఆర్ఎస్ వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌కు బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ(యూఎస్ఏ) సెల్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం ఉదయం ఫోన్ ద్వారా సుధీర్‌కుమార్‌తో ఎన్ఆర్ఐలు వీడియో కాల్‌లో మాట్లాడారు. తమతో పాటు తమ కుటుంబ సభ్యుల మద్దతూ సుధీర్‌కుమార్‌కే ఉంటుందని తెలిపారు. ఇక్కడ ఏదైనా సమస్య వస్తే కేటీఆర్ సత్వరమే స్పందించేవారని ఎన్ఆర్ఐలు గుర్తుచేశారు. కొంకాల శ్రీధర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, హరీశ్‌రెడ్డి, తన్నీరు మహేశ్, తాళ్లపల్లి హరీందర్ పాల్గొన్నారు. కాగా, సుధీర్‌కుమార్‌కు బంజారా డ్రైవర్స్ అండ్ ఓనర్ అసోసియేషన్ బాధ్యులు కూడా పూర్తి మద్దతు తెలుపుతూ ఆయనను కలిశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ నాయక్, ఉపాధ్యక్షుడు సోముల నాయక్, వీరన్న నాయక్, రామోజీ నాయక్, రవి నాయక్, ప్రధాన కార్యదర్శి సురేందర్ నాయక్, కార్యవర్గ సభ్యులు రాజేశ్ నాయక్, దేవానాయక్, బాలు నాయక్, వీరన్న నాయక్, అచ్చు నాయక్, దేవేందర్ నాయక్, రమేశ్ నాయక్, గోపాల్ నాయక్, నరేశ్ నాయక్, పాల్గొన్నారు.

'మందకృష్ణ మాదిగ దళిత ద్రోహి'

హనుమకొండ చౌరస్తా, మే 9 : ముప్పై ఏళ్లుగా మాదిగ జాతికి ఏ పదవి దక్కకుండా, ఎదగకుండా అడ్డుకుంటున్న దళిత ద్రోహి మందకృష్ణ మాదిగ అని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ, టీడీపీలకు కట్టుబానిసగా మందకృష్ణ పనిచేశాడని, వర్గీకరణ జరగకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన బీజేపీ మద్దతు పలుకడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్యదర్శి కల్యాణి ప్రేమ్‌రాజ్ మాదిగ, ప్రచార కార్యదర్శి సుంచు లింగన్న మాదిగ, జాయింట్ సెక్రటరీ పోకల రవికుమార్ మాదిగ, ప్రధాన సలహాదారుడు సంగీతపు రాజలింగం, బలపట్ల కట్టస్వామి, తిప్పారపు కృపానందం, బదనపు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే రేవూరి

సంగెం/ఆత్మకూరు, మే 9 : పదేళ్ల పాటు దేశాన్ని పాలించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసేందేమిలేదని, ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట, సంగెం, చింతలపల్లి ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల్లో గురువారం ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించి, ఆయన మాట్లాడారు. కుడా చైర్మన్ వెంకట్రామ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, శ్రీనివాసచారి, ఎంపీపీ కళావతి, మాధవరెడ్డి, జనగాం రమేశ్, తీగల రాజేశ్, ఇండ్ల రవికుమార్ పాల్గొన్నారు. కాగా, ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన సిలువేరు శంకర్ అనారోగ్యానికి గురికాగా, బాధితుడికి రూ.5లక్షల ఎల్వోసీని ఎమ్మెల్యే అందజేశారు. ముద్దం కృష్ణంరాజు, సిలువేరు భిక్షపతి, ప్రభాస్ పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించడంలేదని విజయ డెయిరీలో ధర్నా

హనుమకొండ చౌరస్తా, మే 9 : 50 రోజులైనా పాల బిల్లులు చెల్లించడం లేదని విజయ డెయిరీలో పాడి రైతులు ధర్నాకు దిగారు. విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం డీడీ ఆఫీస్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విజయ డెయిరీ డీడీ ప్రదీప్‌కుమార్ అందజేశారు. విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇరుకు దేవేందర్‌రావు, సంఘం సెక్రటరీ రాసాల సమ్మయ్య, సొసైటీ ప్రెసిడెంట్లు కే భిక్షపతి, ఎం సుధాకర్‌రావు, ప్రభాకర్, పూర్ణచందర్, యాదవరెడ్డి, యాకాంతం పాల్గొన్నారు.

లారీ ఢీకొని రైతు మృతి

భీమదేవరపల్లి, మే 9 : లారీ ఢీకొని రైతు మోరె బుచ్చయ్య(56) మృతి చెందిన ఘటన మండలంలోని గట్లనర్సింగాపూర్‌లో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బుచ్చయ్య వ్యవసాయ పనులు ముగించుకుని బైక్‌పై ఇంటికి వెళుతుండగా క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో బుచ్చయ్య అక్కడికక్కడే మరణించాడు. మృతుడి భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమెరికాలో విద్యార్థి అదృశ్యం

నయీంనగర్, మే 9 : నయీంనగర్‌కు చెందిన విద్యార్థి అమెరికాలో అదృశ్యమయ్యాడు. రూపేశ్‌చంద్ర చికాగోలోని విస్కాన్సిన్‌లో కాంకార్డియా యూనివర్సిటీలో మాస్టర్స్ చదువుతున్నాడు. అతడు ఈ నెల 2నుంచి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు అతడి రూమ్‌మేట్స్‌తో మాట్లాడగా తమకు తెలియదని చెప్పారు. దీంతో చికాగో పోలీసులకు సమాచారం అందించి, అమెరికా ఎంబసీని కూడా సంప్రదించినట్లు తెలిసింది.

స్పోర్ట్స్ మెటీరియల్ సీజ్

పోచమ్మమైదాన్, మే 9: వరంగల్ ఎంజీఎం సమీపంలోని ఆటోనగర్ క్రాస్ వద్ద గురువారం నిర్వహించిన తనిఖీల్లో పలు రకాల స్పోర్ట్స్ మెటీరియల్ బాక్స్‌లను పట్టుకున్నారు. లోయర్స్, షర్ట్స్ వ్యాన్‌లో తీసుకువెళ్తుండగా సీజ్ చేసినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. పరిశీలన కోసం ఎలక్షన్ కంట్రోల్ డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు వివరించారు. అలాగే, మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 2 వేల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ తెలిపారు.

'పది'లో ప్రతిభ చూపడం అభినందనీయం

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, మే 9 : హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో 10/10 గ్రేడ్ సాధించడం అభినందనీయమని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిబాపూలే, ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ, గిరిజన, మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన 20 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా, వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ హై, ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. 13న పోలింగ్ నేపథ్యంలో వరంగల్ ఎనుమాముల మార్కెట్ యార్డ్‌లోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, అధికారులు ఉన్నారు. కాగా, ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూం, టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1816ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే, మూగ, వినికిడి లోపం ఉన్న ఓటర్లు తమ ఓటు వివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ యాప్ చాట్‌బాట్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందుకు క్యూఆర్ కోడ్, 9704560805 నంబర్ ద్వారా మెసేజ్ పంపితే సైన్ లాంగ్వేజ్‌లో వివరాలు అందజేస్తామని తెలిపారు.

సమన్వయంతో పనిచేయాలి

హనుమకొండ : ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ అధికారులు, పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కౌంటర్ల ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఏఆర్వోలు నారాయణ, వెంకటేశ్, తహసీల్దార్లు రాజ్ కుమార్, నాగరాజు, జ్యోతి వరలక్ష్మి దేవి, రియాజుద్దీన్, జగన్ మోహన్‌రెడ్డి, డీపీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.